epaper : tmedia.net.in
GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20
T MEDIA
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : మంగళవారం-నవంబర్ 07-2023 పేజీలు :2

# ప్రజల కోసమే తెలంగాణ ఎన్నికల్లో పాల్గొనలేదు

**- వైఎస్ షర్మిల**



**టీ మీడియా, నవంబర్ 6, హైదరాబాద్:** ప్రజల కోసమే తెలంగాణ ఎన్నికల్లో పాల్గనకుండా ఉన్నామని వైఎస్సార్‌టీపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎవరో తమకు కిరీటాలు పెట్టాలని కోరుకోవడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై కేసు కొట్టేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. అన్ని పార్టీల్లో దొంగలుంటారని.. కానీ ఆ దొంగలు సీఎంలు కాకూడదని ఆమె వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ఉద్దేశించి షర్మిల పలు వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌టీపితో సంబంధం లేదని గతంలో సజ్జల అన్నారని.. ఇప్పుడు ఏ సంబంధం ఉందని తన గురించి ఆయన మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తాము మాత్రం సంబంధం లేదనే అనుకుంటున్నామని వ్యాఖ్యానించారు. "మాతో సంబంధం గురించి సజ్జలే సమాధానం చెప్పాలి. ఏపీలో రోడ్లు, విద్యుత్‌పై తెలంగాణ సీఎం కేసీఆర్ బాహాటంగానే విమర్శించారు. ఆయన వ్యాఖ్యలపై సజ్జల ఏం సమాధానం చెబుతారు?సజ్జల గారూ.. ముందు మీ కథ మీరు చూసుకోండి" అని షర్మిల ఎద్దేవా చేశారు.

## పాలమూరును

# సర్వనాశనం చేసిందే కాంగ్రెస్

**- కరివెన రిజర్వాయర్‌తో**

**1.50లక్షల ఎకరాలకు నీళ్లు**

**- సీఎం కేసీఆర్**

**టీ మీడియా, నవంబర్ 6, దేవరకద్ర :**
కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే ఈ పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. పాలమూరు జిల్లా ఒకప్పుడు పాలుగారిన జిల్లా. అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ఘోరమైన గతి పట్టించారు. ఆనాడు ఉన్న సీఎంలు కూడా జిల్లాను దత్తత తీసుకున్నామని చెప్పి పునాది రాళ్లు వేశారు తప్ప.. కసికెడు నీళ్లు తెచ్చివ్వలేదు. పంటటలు ఎండిపోయి వలవల ఏడ్సి, బొంబాయి బతకపోయి చాలా వలసలు పోయి, చాలా బాధలు అనుభవించిన జిల్లా పాలమూరు. అలాంటి పాలమూరు జిల్లాను ఏ పార్టీ పట్టించుకున్నది..? మన గోస ఎవడైనా చూసిండా..? అన్నది ఆలోచించాలని కేసీఆర్ సూచించారు. కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది ఏ పార్టీనో ఆలోచించాలి. మహబూబ్‌నగర్ జిల్లా 50 ఏండ్ల పాటు చాలా కరువు అనుభవించింది. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రప్రదేశ్‌లో కలిసి మన ప్రాజెక్టులను సమైక్య పాలకులు రద్దు చేశారు. ఒకటే ఒక్క ప్రాజెక్టు అడగలేదు నాటి కాంగ్రెస్ నాయకులు. బచావత్ ట్రిబ్యునల్ 1974లో నది నీళ్ల పంపకం చేస్తే ఏ మంత్రి, ఎమ్మెల్యే అడగలేదు. పాలమూరుకు నీళ్లు ఎన్ని కేటాయిస్తున్నారని ప్రశ్నించలేదు. ఇది రికార్డులో ఉంది.. రాజకీయం కోసం చెప్పట్లేదు. ఇంత అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. పాలమూరును సర్వనాశనం చేసిన పార్టీ కాంగ్రెస్సే. మీ పెద్దలను అడిగినా ఇదే విషయం చెబుతారు. నేను చెప్పింది నిజమైతే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలి. నిజం కాకపోతే మమ్మల్ని ఓడించండి. 2004లో పొత్తు పెట్టుకుని మళ్లీ మోసం చేసింది. వైఎస్ మాటలు విని మన పార్టీని మోసం చేసింది కాంగ్రెస్. ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని మొండిపట్టుదలతో పోతే, 14 ఏండ్ల



పోరాటం తర్వాత చివరకు దీక్ష పడితే దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేశారు. మళ్లీ వెనక్కి వెళ్లారు. వందల మంది పిల్లల ప్రాణాలను బలిగొన్న తర్వాత, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే తప్పనిసరిస్థితుల్లో గతిలేక తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ అని కేసీఆర్ తెలిపారు. కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని.. అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. దేవరకద్రలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ వచ్చిన తర్వాత ఏం జరిగిందో మీ కండ్ల ముందే ఉన్నది. పెండింగ్ ప్రాజెక్టులన్నింటి మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అందరూ కలిసి నెట్టంపాడు, బీమా, కల్వకుర్తి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకొని నీళ్లు తెచ్చుకున్నాం. మీదగ్గర కూడా కోయిల్‌సాగర్ లిఫ్ట్ మొదలుపెట్టినా పెండింగ్‌లో ఉండే. వెంకటేశ్వర్‌రెడ్డి పట్టుపట్టి పనులు పూర్తి చేయించి నీళ్లు వచ్చేలా ప్రయత్నం చేశారు. నిన్నగాక మీ కండ్ల ముందనే పాలమూరులో స్విచ్చాన్ ఆన్ చేశాను. పాలమూరు-రంగారెడ్డి పథకం అడ్డంకులన్నీ తొలగిపోతున్నాయి. త్వరలోనే నీళ్లన్నీ రాబోతున్నాయి' అని తెలిపారు.

# కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు

**పార్టీ ఎమ్మెల్యేలతో ఆప్ చీఫ్ భేటీ**



**టీ మీడియా, నవంబర్ 6, న్యూఢిల్లీ :**
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ ఇటీవల తనకు సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఆప్ ఎమ్మెల్యేలతో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సోమవారం సమావేశం కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. మద్యం కుంభకోణం కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను నవంబర్ 2న హాజరు కావాలని సమన్లలో ఈడీ కోరింది. అయితే తనపై రాజకీయ కక్ష సాధింపుతోనే సమన్లు జారీ చేశారని ఆరోపిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థ ఎదుట హాజరయ్యేందుకు ఆయన నిరాకరించారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈడీ తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌లను ఇప్పటికే ఈడీ అరెస్ట్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ దాదాపు 9 గంటల పాటు ప్రశ్నించింది. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి నేతల్లో తొలిగా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆప్ నేతలు ఇటీవల కాషాయ పార్టీపై విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్ గెలుపొందడం అంటే..**

# తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడ్డట్టే

**- మంత్రి జగదీష్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 6, సూర్యాపేట :**
యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సూర్యాపేటలో రాబోయే పాలన ఉండబోతుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుడకుడ గ్రామంలో అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అనంతరం సూర్యాపేట కార్పెంటర్స్ నూతన కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత రెండు పర్యాయాలు సూర్యాపేట ప్రజలకు ఇచ్చిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. సూర్యాపేటలో పారిశ్రామిక హబ్ నెల కొల్పడమే తన భవిష్యత్ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్న మంత్రి కాంగ్రెస్ గెలుపొందడం అంటే..తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడటమే అన్నారు. గత మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మహిళా సంఘాల అభివృద్ధి జరిగిందన్న మంత్రి పనిచేసే ప్రభుత్వానికి సబ్బండ వర్గాలు అండగా నిలబడాలని కోరారు. మరోసారి శాసన సభ్యుడిగా ఆశీర్వదించండి%శా% సేవకుడిగా పనిచేస్తానని హామినిచ్చారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# పేదలు గొప్పగా జీవించాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యం

**- మంత్రి తలసాని**



**టీ మీడియా, నవంబర్ 6, హైదరాబాద్ :**
పేదలు గొప్పగా ఉండాలన్నదే తమ లక్ష్యమని సనత్ నగర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావు నగర్, నాగదేవత టెంపుల్, ఈశ్వరమ్మ బస్తీ, హమాలీ బస్తీ, చిదానందం కాలనీ తదితర ప్రాంతాలలో పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈశ్వరమ్మ బస్తీ, పద్మారావు నగర్ ఏరియా బస్తీల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కనుక.. మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. నిరుపేదలు అత్యధికంగా నివసించే హమాలీ బస్తీలో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఎన్నికలు పూర్తయిన తర్వాత చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. బస్తీ వాసుల సౌకర్యార్థం మీకు అందుబాటులో బస్తీ దవాఖానా ను ఏర్పాటు చేశామన్నారు. మీకు ఏ అవసరం వచ్చినా..ఏ ఆపద వచ్చినా అన్నింటికీ నేను అండగా నిలుస్తూ వచ్చానని గుర్తుచేశారు. కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట ప్రచారంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, పాష, యాదగిరి యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, హమాలీ బస్తీ అధ్యక్షుడు సుభాష్, సత్యనారాయణ, సంపత్ తదితరుల ఉన్నారు.



# గాజాను రెండుగా విభజించి భీకర దాడులు..

**- ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం**

**టీ మీడియా, నవంబర్ 6, గాజా :** గత నెల ఇజ్రాయెల్‌పై ఉగ్రవాద సంస్థ హమాస్ మెరుపు దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఇక ఇజ్రాయెల్ సైతం హమాస్‌పై యుద్ధం ప్రకటించి.. గాజా స్ట్రిప్‌పై భీకర దాడులకు దిగింది. నెల రోజులుగా ఉగ్రవాద సంస్థ హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. గాజాను నలువైపులా చుట్టుముట్టి.. నగరాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'గాజా నగరాన్ని మేం నలువైపులా చుట్టుముట్టాం. ఆ నగరాన్ని ఉత్తర గాజా, దక్షిణ గాజాగా విభజించాం. యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశ' అని అన్నారు. కాగా, ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే భీకర దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు గాజా దక్షిణ ప్రాంతానికి చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 48 గంటల్లో అటు వైపు నుంచి గాజా భూభాగంలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.



# లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్

**టీ మీడియా, నవంబర్ 6, యాదగిరిగుట్ట:**
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా యాదాద్రికి చేరుకున్న ఇంద్రసేనారెడ్డి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ ఈవో గీతా.. తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ సీనియర్ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ నుంచి 1983, 1985, 1999లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. అదే నెల 26న గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.



## బీఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్ లోకి చేరికలు

**టీ మీడియా, నవంబర్ 6, ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం నుండి యాదవ సంఘం, హమాలి సంఘం,ఎస్టీ కాలనీ నుండి 40 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీదర్ బాబు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో 5.6 తీవ్రతతో మరోసారి భారీ భూకంపం

**- ఢిల్లీలో బలమైన భూ ప్రకంపనలు**

**టీ మీడియా, నవంబర్ 6, ఖాట్మాండ్ :**
హిమాలయ దేశం నేపాల్ ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. గత శుక్రవారం రాత్రి నేపాల్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఈ భూ ప్రకంపనల కారణంగా సుమారు 150 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత శనివారం మధ్యాహ్నం కూడా మరోసారి 3.6 తీవ్రతతో భూమి కంపించింది. తాజాగా అక్కడ మరోసారి భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 4:16 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి దేశరాజధాని ఢిల్లీలోనూ బలమైన భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కార్యాలయాలు, ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. మూడు రోజుల్లో ఢిల్లీలో భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం ఇది రెండో సారి. వరుస భూకంపాలతో ఢిల్లీ దాని పరిసర ప్రాంత వాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ప్రజా వైద్యం పూర్తిగా ప్రభుత్వ బాధ్యతే

**- సీఎం జగన్**

**టీ మీడియా, నవంబర్ 6, అమరావతి:**
జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహించిన శిబిరాలు సాధారణ వైద్య శిబిరాలు కావని, పేషెంట్ల జబ్బు నయం అయ్యేదాకా పూర్తిస్థాయిలో చేయూత నివ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారుల వద్ద ప్రస్తావించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, 'వై ఏపీ నీడ్స్ జగన్' క్యాంపెయిన్లపై కలెక్టర్లతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. దాదాపు 98శాతం గ్రామ, 77 శాతం వార్డు సచివాలయాల్లో వైద్య శిబిరాల నిర్వహణ పూర్తయ్యిందని ఈ సందర్భంగా సీఎం జగన్ వెల్లడించారు. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పుల్ని ప్రజలకు వివరించడంతో పాటు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వాళ్ల విషయంలో వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు చేయూత నివ్వడం చాలా ముఖ్యమని వారికి సూచించారు. శిబిరాలు నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుందని చెప్పారు. కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి నయం అయ్యేంత వరకూ చేదోడుగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అర్బన్ ఏరియాల్లో 91 శాతం, రూరల్ ఏరియాల్లో 94శాతం స్క్రీనింగ్ పూర్తయ్యిందని.. 1.44 కోట్ల కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తిచేశారన్నారు. 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారని.. జగనన్న సురక్ష యాప్‌లో క్యాంపులకు వచ్చే వారి ఆరోగ్య పరిస్థితులను నమోదు చేస్తున్నామన్నారు. ఈ సమాచారం ఆధారంగా తదుపరి చికిత్సలు ఎక్కడ చేయించాలన్న దానిపై డేటా ఉంటుందన్నారు. జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాలని



అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా మండలంలో నాలుగు క్యాంపులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రెండు గంటలకు పైగా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో జగనన్న ఆరోగ్య సురక్షా, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలపై సీఎం జగన్ సమీక్ష చేశారు. నవంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే 'వై ఏపీ నీడ్స్ జగన్'పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ధర్మం కోసం చావడానికి సిద్ధం

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

**టీ మీడియా, నవంబర్ 6, కరీంనగర్ :**
తాను, రాజాసింగ్ ధర్మం కోసం పని చేస్తున్నామని, దర్మం కోసం చావడానికి సిద్ధమని అన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్.. కాషాయం జెండా కోసం పని చేసే నాయకులమని పేర్కొన్నారు. కాషాయ జెండాని తెలంగాణ అంతటా రెపరెపలాడించామని తెలిపారు. 24 రోజులు పూర్తి స్థాయిలో తనకు సహకారం అందించాలని కోరారు. కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ%శా% హిందువుల ఓట్లను బీజేపీ ఓటు బ్యాంక్ గా మార్చడంలో సఫలయ్యామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దొంగ కేసులు పెట్టి తనను జైలుకు పంపారని మండిపడ్డారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల కోసం కొట్లాడితే తనపై ముప్పై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీని డెవలప్ మెంట్ చేస్తామని సవాల్ చేశానని తెలిపారు. కరీంనగర్ లో కాషాయం జెండాకే స్థానం ఉందన్నారు. స్మార్ట్ సిటీ నిధులు, నేషనల్ హైవే నిధులు తానే తీసుకొచ్చానని తెలిపారు. గ్రామ పంచాయతీకి నిధులు కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. బీజేపీ సహకారం లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మీటింగ్ కు ప్రజలు ఎవరు రావడం లేదని విమర్శించారు. కాళేశ్వరం రిపోర్టు కరెక్ట్ కాదా? కాళేశ్వరం పిల్లర్లకి పగుళ్లు వచ్చింది నిజం కాదా అని నిలదీశారు. కరీంనగర్ ఎన్నికల ఫలితాల కోసం యావత్ తెలంగాణ ఎదురు చూస్తుందన్నారు. ప్రజల కోసం కొట్లాడిన వారిని అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఉన్న ఒక్కరికైనా రేషన్ కార్డు ఇప్పించారా అని నిలదీశారు. గంగుల కమలాకర్ బాధితుల



సంఘం ఏర్పాటు చేసే పరిస్థితి కరీంనగర్ లో ఉందని ఎద్దేవా చేశారు. ధర్మం కోసం పోరాడేది కేవలం బీజేపీ మాత్రమే అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, తాను ధర్మం కోసమే పోరాడుతున్నామన్నారు. తామిద్దరం ఎప్పుడూ కాషాయజెండాను వదిలి పెట్టలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు ఒక్కొక్కరు పది ఓట్లు వేయించాలని పిలుపునిచ్చారు.

# విజ్జన్న సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

**టీ మీడియా, నవంబర్ 6, పెద్దపల్లి బ్యూరో :**
శ్రీరాంపూర్ మండలం మంగపేట, తేనుగుపల్లె గ్రామానికి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి తాళ్ళపెల్లి రామస్వామి, సిర్ల కనుకయ్య,స్వామి,బీంపల్లి కొమురయ్య, వడ్లకొండ సత్తయ్య,కెక్కెర్ల రాజమల్లు, రామస్వామి, గుర్రం మల్లయ్య, బుర్ర మొండయ్య, ఆంజనేయులు, నజీర్, సత్తయ్య, రాములు, రాజయ్య, రాజేందర్, చుంచు గట్టయ్య, చంద్రయ్య,రమేష్, లచ్చయ్య, ఈర్ల మల్లయ్య, కిష్టయ్య, రంగయ్య, చుంచు గట్టయ్య, శ్రీనివాస్, శేఖర్, ప్రశాంత్, తిరుపతి, రాజు, భాస్కర్, సురేష్, రాజేందర్, రమేష్, సది, రాజయ్య, సతీష్ గార్లతో పాటు పెద్ద ఎత్తున యువకులు మరియు మహిళాలు శ్రీరాంపూర్ మండలం,కున్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల కిష్టయ్య, కాదసి రాజలింగు, ఏదెల్లి చంద్రయ్య, మీసాల కొమురయ్య, మరుపాక రాజ్ కుమార్, దొడ్ల సాగర్,ఏదేల్లి చిన్న రాజేశం, దొడ్ల మల్లేష్, మెట్టపల్లి రాజమల్లు యూత్ సభ్యులు శ్రీనివాస్, కుమార్, కవ్వంపెల్లి పోచ్చలు, సీతరాములు తో పాటు యువకులు పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కాంగ్రెస్ లో చేరిన మంగపేట,కునారం గ్రామాలకు చెందిన బీజేపీ, బిఆర్ఎస్ నాయకులకు,యువకులకు మహిళాలకు స్వాగతం తెలుపుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంట గ్యాస్ 500 /- రూపాయలకు అందించడం జరుగుతుంది. ఈ బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వలు అధిక ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వారి స్వార్ధ ప్రయోజనల కోసమే అతనికి అ పదవి అవసరం



అలాగే నియోజకవర్గంలో ఉన్న సహజ వనరులను దోచుకోవడం తప్ప ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదు. దయచేసి ప్రజలు ఆలోచించవాల్సిన సమయం వచ్చింది అని అన్నారు. ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, యువకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపైనుంచి రైల్వే ట్రాక్‌పై పడిన బస్సు..

**- నలుగురు దుర్మరణం**

**టీ మీడియా, నవంబర్ 6, జైపూర్:**
రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. సోమవారం తెల్లవారుజామున 2.15 గంటలకు హరిద్వార్ నుంచి ఉదయ్‌పూర్ వెళ్తున్న బస్సు దౌసా కలెక్టరేట్ సమీపంలో అదుపుతప్పి వంతెనపై నుంచి రైల్వే ట్రాక్‌పై పడిపోయింది. దీంతో నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ప్రమాద సమయంలో ఆ ట్రాక్‌పై ఏ రైలూ రాకపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పినట్లయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం తెల్లవారుజామున 2.15 గంటలకు జరిగినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని వెల్లడించారు.

## ఢిల్లీ వ్యాప్తంగా పాఠశాలల మూసివేత


**టీ మీడియా, నవంబర్ 6, న్యూఢిల్లీ :**
ఢిల్లీలో గాలి కాలుష్య స్థాయిలు పెరుగుతుండటంతో కేజ్రీవాల్ ప్రభుత్వం మరోసారి సరి - బేసి విధానాన్ని ప్రవేశపెట్టింది. దీపావళి తరువాతి రోజు నుండి ఈ విధానం అమల్లోకి రానుందని రాష్ట్ర పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ సోమవారం తెలిపారు. నవంబర్ 20 వరకు ఈ విధానం అమల్లో ఉంటుందని .. అనంతరం పరిస్థితిని సమీక్షించి పొడిగిస్తామని ప్రకటించారు. అలాగే 11 వ తరగతి వరకు పాఠశాలల సెలవులను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. గత వారం రోజులుగా రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సిఆర్ పరిధిలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నేడు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం పర్యావరణ మంత్రి గోపాల్ రారు మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలను నవంబర్ 10 వరకు మూసివేయాల్సిందిగా తెలిపారు. అయితే 10, 12 తరగతులకు మినహాయింపునిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. బాణాసంచా కాల్చడంపై నిషేధం, స్మాగ్ గన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బిఎస్3 పెట్రోల్, బిఎస్4 డీజిల్ వాహనాలపై నిషేధాన్ని పొడిగిస్తున్నామని పేర్కొన్నారు. డీజిల్ ట్రక్కులను అనుమతించకూడదని, నిర్మాణ కార్యకలాపాలపై నిషేధం విధించేలా ఢిల్లీ వ్యాప్తంగా స్టేజ్ -4 చర్యలు అమలు చేయాలని గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఎపి) ఆదేశించింది.



## అస్సాం అక్రమ వలసదారుల పిటిషన్‌పై విచారణ వాయిదా

**- సుప్రీంకోర్టు**

**టీ మీడియా, నవంబర్ 6, డిస్పూర్ :**
అస్సాం అక్రమ వలసదారులకు సంబంధించిన పౌరసత్వ చట్టంలోని 6ఎ రాజ్యాగం చెల్లుబాటుపై విచారణను సుప్రీంకోర్టు సోమవారం డిసెంబర్ 5కి వాయిదావేసింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం డిసెంబర్ 5న విచారణ చేపడుతుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ అస్సాం ఒప్పందం పరిధిలోకి వచ్చే వ్యక్తుల పౌరసత్వానికి సంబంధించిన ప్రత్యేక నిబంధనగా చేర్చబడింది. 1985 పౌరసత్వ సవరణ చట్ట ప్రకారం.. బంగ్లాదేశ్‌తో పాటు నిర్దేశిత ప్రాంతాల నుండి 1966 జనవరి1 లేదా 1971 మార్చి 25కి ముందు అస్సాంలోకి ప్రవేశించిన వారిని పౌరసత్వ చట్టం 18 నిబంధన ప్రకారం.. అస్సాం నివాసితులుగా తమను నమోదు చేయాలని తెలుపుతోంది. ఫలితంగా ఈ నిబంధన 1971 మార్చి 25 ని అస్సాంలో బంగ్లాదేశ్ వలసదారులకు పౌరసత్వాన్ని మంజూరు చేయడానికి డెడ్‌లైన్‌గా పేర్కొంది.



## ఎన్నికల ప్రచార వాహనం బోల్తా

**- ముగ్గురు మృతి, ఐదుగురికి గాయాలు**

**టీ మీడియా, నవంబర్ 6, భోపాల్:** ఎన్నికల ప్రచారం కోసం వినియోగించే వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు బీజేపీ కార్యకర్తలు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రెహ్లి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి గోపాల్ భార్గవ కోసం ప్రచారంలో నిమగ్నమైన ఎస్‌యూవీలో ఎనిమిది మంది కార్యకర్తలు ప్రయాణించారు. శనివారం సాయంత్రం బార్‌గ్రోన్ బరె?డా, జోన్ గ్రామాల మధ్య వేగంగా వెళ్తున్న ఆ వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్‌యూవీలో ఉన్న ఎనిమిది మంది గాయపడ్డారు. అలాగే కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రి రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. కాగా, ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఎనిమిది మంది వ్యక్తులను ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మరో ఐదుగురికి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెహ్లి పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ మనీష్ త్రిపాఠి తెలిపారు.

## ఆమ్ ఆద్మీ ఎమ్మెల్యేను అరెస్టు చేసిన ఈడీ

**టీ మీడియా, నవంబర్ 6, చండీఘడ్:**
పంజాబ్ ఎమ్మెల్యే జశ్వంత్ సింగ్ గజ్జన్ మజ్రాను సోమవారం ఈడీ అరెస్టు చేసింది. పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్న సమయంలో ఆయన్ను అరెస్టు చేశారు. అమర్‌ఘర్ నియోజకవర్గానికి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత అయిన జశ్వంత్ సింగ్ మనీల్యాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మీటింగ్ జరుగుతున్న సమయంలో ఆయన్ను అదుపులోకి తీసుకోవడం బీజేపీ నైజాన్ని బయటపెడుతుందని ఆప్ నేత మాల్వీందర్ కంగ్ ఆరోపించారు. 41 కోట్ల బ్యాంకు ఫ్రాడ్ కేసులో సీబీఐ గత ఏడాది సెప్టెంబర్‌లో జశ్వంత్ ఇంటితో పాటు మరికొన్ని చోట్ల సోదాలు చేసింది. ఆ తనిఖీల్లో 17 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, ప్రాపర్టీ డాక్యుమెంట్లను సీజ్ చేశారు. లుథియానాలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మజ్రాపై కేసు బుక్ చేశారు.



# ఐదేళ్లలో కొడంగల్ అభివృద్ధి జరిగిందా..?

**- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 6, కొడంగల్:**
బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారైనా కొడంగల్ అభివృద్ధి గురించి మాట్లాడారా? ఈ ఐదేళ్లలో కొడంగల్ నియోజకవర్గానికి ఏమైనా అభివృద్ధి జరిగిందా అని టీపీసీసీ చీఫ్, మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం కొడంగల్‌లో నామినేషన్ వేయడానికి రేవంత్ రెడ్డి కార్యకర్తలతో కలిసి వెళ్లారు. బీఆర్ఎస్ తల పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఓడిపోతే కొడంగల్ ప్రజల జీవితాలు నాశనం అవుతాయని ఉద్ఘాటించారు. ఈ ఎన్నికలు కొడంగల్ ప్రజలకు కేసీఆర్ మధ్య జరుగుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికలు కొడంగల్ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతాయని అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే ఎప్పుడైన అధ్యక్షా అని ఈ ప్రాంత సమస్యలను అడిగిండా అని ప్రశ్నించారు."కొడంగల్‌లో గతంలో బిఆర్ఎస్‌ను గెలిపించినా అభివఅద్ధి జరగలేదు. కొడంగల్‌లో పోటీ చేయాలని కేసీఆర్, కేటీఆర్‌కు సవాల్ విసిరాను. నాకు ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్ష పదవి.. నాకోసం కాదు.. మీకోసమే. ఈ ఐదేళ్లలో కొడంగల్ నియోజకవర్గానికి ఏమైనా అభివఅద్ధి జరిగిందా?కొడంగల్ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ మళ్లీ ఎలా ఓట్లు అడుగుతుంది.



కొడంగల్ యువతకు ఉద్యోగాలు అందించేందుకు జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలు. ఈ ఎన్నికలు మన భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయి" అని రేవంత్ అన్నారు.

# కబ్జాల మల్లారెడ్డిని మేడ్చల్ ప్రజలు తరిమి కొడతారు

**- బీఆర్ఎస్ ను ప్రజలు చిత్తుగా ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తారు**

**- మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేషాదవ్**

**టీ మీడియా, నవంబర్ 6, జవహర్ నగర్ :**
కబ్జాల మల్లారెడ్డిని.. మేడ్చల్ ప్రజలు తరిమి కొడతారని, ఓడిపోతాననే భయంతోనే.. కుటుంబమంతా రోడ్డుపైకి వచ్చి కొత్త నాటకాలు ఆడుకుంటూ మేడ్చల్ మొత్తాన్ని కబ్జా చేద్దామని ప్రయత్నిస్తున్నారని, ప్రజలు ఓట్ల సునామీ రూపంలో తగిన బుద్ధి చెప్పి మల్లారెడ్డిని ఇంటికే పరిమితం చేస్తారని మేడ్చలా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూరవజ్రేషడవ్ అన్నారు. సోమచారం కార్పొరేషన్లోని సంతోష్ నగరకు చెందిన 1000 మంది బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వ బ్రేష్యదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ఈ సందర్భంగా వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలను మోసం చేస్తూ వస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, నిరుద్యోగ భృతి ఇస్తామని కళ్ళబొళ్ళి మాటలు చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన బీఆర్ఎస్ ఇంటికి పంపుతారని

**అన్నారు. జవహర్ నగర్ పేద ప్రజలేనివసిస్తారని 58, 59జీవో**

పేరుడతో కోకాపేటలో విధించే ఛార్జీలను జవహర్ నగర్లో విధిస్తు డబ్బులు చెల్లించాలని లేడంటే ఇళ్ళను కూల్చివేస్తామని జేసీబీతో ఇంటి పైకి వస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేయడం సబబు కాదని, ప్రజలు తిరగబడే రోజు లు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. మేడ్చల్‌అంతటా కబ్జాలకు పాల్పడుతూ అడ్డగోలు సంపాదనతో విర్రవీగుతున్న మల్లారెడ్డిని ఇంటికే పంపించాలన్నారు. జవహర్ నగర్ స్వచ్ఛందంగా వచ్చిమల్లారెడ్డికి మద్దతు తెలిపే నాయకులే లేరని, కార్పొరేటర్లు నాతో టచ్లో ఉన్నారని తెలిపారు. డబ్బులు అందితేనే బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో పాల్గొంటూ.. ఫోటోలకే ఫోజులు ఇస్తున్నారని, ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక మొఖం చాటేస్తున్నారన్నారు. చేతి గుర్తుపై ఓటు చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, అనంతలక్ష్మి, సదానంద్, కాయిత రాజు యాడవ్, వేణు, రఫిక్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైతం

**- మంత్రి కేటీఆర్**

**టీ మీడియా, నవంబర్ 6, సిరిసిల్ల:**
కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచించారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్‌వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎటు చూసిన పచ్చదనం, సాగు నీరు, తాగునీరు, సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా




పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలేదని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమైతదని చెప్పారు. ఈ ఎన్నిల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్రయాత్రతో రాష్ట్రంలో బీఆర్ఎస్ సెంచరీ దాటాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలుగు జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు.

# సనాతన ధర్మాన్ని ఎప్పటికీ వ్యతిరేకిస్తాం

**- ఉదయనిధి స్టాలిన్**

**టీ మీడియా, నవంబర్ 6, చెన్నై :**
సనాతన ధర్మంపై తన వైఖరిని తమిళనాడు మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ సమర్థించుకున్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్, పీకే శేఖర్‌బాబుపై చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు మద్రాస్ హైకోర్టు పోలీసులను విమర్శించిన అనంతరం స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజాన్ని విభజించే ఆలోచనలు, ఏ సిద్ధాంతాన్ని అయినా నిర్మూలించాలనే ఆలోచనలను ప్రేరేపించే హక్కు ఏ వ్యక్తికీ లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని, తాను చెప్పింది సరైనదేనని, దీనిపై తాను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ఉదయనిధి స్టాలిన్ తేల్చిచెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడిఉన్నానని, వాటిని మార్చుకోలేనని స్పష్టం చేశారు. తాను నమ్మే సిద్ధాంతం గురించే మాట్లాడానని, అంబేద్కర్, పెరియార్, తిరుమవలవన్ చెప్పినదాని కంటే తాను ఎక్కువగా ఏమీ మాట్లాడలేదని అన్నారు. తాము ఎన్నో ఏండ్లుగా సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నామని, అది వందేండ్లకు పైబడిన అంశమని, దాన్ని తాము ఎన్నటికీ వ్యతిరేకిస్తూనే ఉంటామని అన్నారు. కాగా, సనాతన ధర్మం సామాజిక న్యాయం, సమానత్వానికి వ్యతిరేకమని,



మలేరియా, డెంగ్యూ, కరోనా వైరస్ వంటి దీన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే.

## బీసీ గర్జన సభను విజయవంతం చేయండి

**- బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 6, ఖిల్లా ఘనపురం:**
మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆద్వర్యంలో బీజేపీ మండల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి, మండల ఇంఛార్జి శ్రీశైలం విచ్చేశారు. రేపు హైదరాబాద్ లో జరిగే బీసీ గర్జన సభ ను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా బుధవారం రోజు వనపర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అశ్వత్థామ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌభే,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ వస్తున్నారు. కాబట్టి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలనని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాం రెడ్డి, బుచ్చిబాబు గౌడ్, ఆశన్న, ఆంజనేయులు,శివ శంకర్, ఈదమ్మ పాల్గొన్నారు.



## 11 న పరేడ్ గ్రాండ్ లో మాదిగల విశ్వరూప మహా సభ

**టీ మీడియా, నవంబర్ 6, జవహర్ నగర్ :**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లోని నందమూరి నగర్ మాదిగల బస్తీలో మాదిగ పెద్దలతో సమావేశం నిర్వహించారు. కళాకారులు గజ్జెల్లి రామచందర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కరపత్రావిష్కరణ చేసి సీ ఆర్ పి ఎఫ్ అరుంధతి నగర్ మాదిగ గుడిసెల బస్తిలో మాదిగ మహిళలతో సమావేశ మై అరుంధతి నగర్ ఎంఆర్పిఎస్ యువ నాయకులు కొత్త నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ మాట్లాడుతూ.. మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 11న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని ఇంటిల్లిపాది ఇండ్లకు తాళాలు వేసి తరలిరావాలని కోరడం జరిగింది జై మాదిగ నినాదాలతో పోరెత్తించిన మహిళా మణులు మందకృష్ణ మాదిగ బాటలో నడుస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొయ్యడ వెంకటేష్ మాదిగ రాపాక రాంనరసయ్య బందారపు భాస్కర్ భాగ్యలక్ష్మి మాదిగ నర్మదా మాదిగ రజియా బేగం ఎండి గౌసియా శ్వేతా మాదిగ యాదమ్మ మాదిగ రాజేశ్వరి మాదిగ ప్రమీల మాదిగ మబ్బు పౌలు చుక్క ఆగయ్య మేడ సంపత్ ఇసంపెల్లి ఉప్పలయ్య ఎర్రొల్ల యాదగిరి చిలుకు రాంనర్సయ్య తదితరులు బస్తీ మాదిగ పెద్దలు పాల్గొన్నారు.




## వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో వార్డు సభ్యుల దారి ఎటువైపు

**టీ మీడియా, నవంబర్ 6, పెద్దపల్లి బ్యూరో :**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామపంచాయతీలో ఒక్కో గ్రామపంచాయతీలో 8, నుండి 15 మంది వార్డుసభ్యులు ఉన్నారు ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికలలో వార్డు సభ్యులు కీలకం కానున్నారు ఒక్కో వార్డు సభ్యునికి ఓటర్లు 200 నుంచి 300 వరకు ఉన్నారు అందులో దాదాపుగా సగం మంది వార్డు సభ్యునికి చుట్టాల రూపంలో అక్కలు, బావలు, అన్నలు తమ్ముళ్లు, ఇలా వరుసలతో కూడిన బంధాలు బంధుత్వాలు ఉండడం వలన దాదాపుగా సగం మంది ఓటర్లు వార్డు సభ్యుని గౌరవించి ఓట్లు వేసే అవకాశం ఉన్నది. ఇలాంటి అవకాశం ఉన్న వార్డు సభ్యులను ఏ నాయకుడు తమ వైపు తిప్పుకుంటాడో వారికి విజయం దక్కే అవకాశం ఉంది. వార్డు సభ్యులు సైతం ఏ నాయకుడి వైపు వెళ్ళాలో డైలమాలో ఉన్నారు. పెద్దపెల్లి లో గెలిచే అభ్యర్థి వైపు ఉంటే వచ్చే ఐదు సంవత్సరాలలో వార్డులను, గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. వార్డు సభ్యులు ఏ నాయకుడికి అయితే సపోర్ట్ చేస్తారో ఆ నాయకుడు గెలిచే అవకాశం ఉన్నట్లు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. ఎవరిని విజయం వరిస్తుందో డిసెంబర్ 3న తెలుస్తుందని మాట్లాడుకుంటున్నారు.



## విజయవాడ బస్టాండ్‌లో ప్రమాదం..

**- ప్లాట్ ఫాంపై దూసుకెళ్లిన బస్సు - ముగ్గురు మృతి**

**టీ మీడియా, నవంబర్ 6, విజయవాడ:**
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో 12వ ప్లాట్‌ఫామ్‌పై నిరీక్షిస్తున్న ప్రయాణికులపైకి బస్సు ఒక్కసారిగా దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు మృతిచెందారు. మరణించినవారిలో కండక్టర్‌తోపాటు ఓ మహిళ, బాలుడు ఉన్నారు. పలువురు గాయపడ్డారు. విజయవాడలోని ఆటోనగర్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గుంటూరు వెళ్తున్నది. ఈ క్రమంలో బస్సు ఒక్కసారిగా 12వ నంబర్ ప్లాట్‌ఫామ్ పైకి దూసుకొచ్చింది. దీంతో కండక్టర్‌తోపాటు అక్కడ ఉన్న మరో ఇద్దరు మరణించారు. పలువురు బస్సు కింద ఇరుక్కుపోయారు. తక్షణమే స్పందించిన సిబ్బంది.. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్లాట్‌ఫామ్ 11, 12 వద్ద ఫెన్సింగ్, కుర్చీలు ధ్వంసమయ్యాయి. మృతులను బస్సు కండక్టర్ వీరయ్య, ప్రయాణికురాలు కుమారి, ఆమె మనవడు అయాన్‌గా గుర్తించారు. కుమారి కోడలు సుకన్యకు కాలు విరిగిపోయింది. కాగా, డ్రైవర్ రివర్స్ గేరుకు బదులు ఫస్ట్ గేర్ వేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలాన్ని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు పరిశీలించారు. బస్సు ప్రమాదం దురదృష్టకరమని చెప్పారు. బస్సు కండిషన్ బాగానే ఉందని వెల్లడించారు. ఇది మానవ తప్పిదమా లేదా సాంకేతిక తప్పిదమా అనేది తెలియాల్సి ఉందని చెప్పారు. ఈ ప్రమాదాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, 24 గంటల్లోపు విచారణ పూర్తిచేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్ వయస్సు 61 ఏండ్లు అని, ఈ మధ్యే అనారోగ్యానికి గురై కోలుకుని డ్యూటీలో చేరాడని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.



## ప్రభుత్వ లోపం వల్లే బస్సు ప్రమాదం

**- నారా లోకేష్?**

**టీ మీడియా, నవంబర్ 6, విజయవాడ :**
ప్రభుత్వ లోపం వల్లే విజయవాడ బస్?స్టాండ్?లో బస్సు ప్రమాదం జరిగిందని నారా లోకేష్? పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని అన్నారు. కాలం చెల్లిన బస్సుల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని%ౌ% వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క కొత్త బస్సు కూడా కొనలేదని లోకేశ్ విమర్శించారు. ఆర్టీసీ గ్యారేజీల్లో నట్లు, బోల్టుల కొనుగోళ్లకు కూడా ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని దుయ్యబట్టారు. రిక్రూట్ మెంట్ కూడా లేకపోవడంతో ఆర్టీసి సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం వారికి ఆదుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.